www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 18 ఏప్రిల్ 2024 8 పేజీలు


వైఎస్ఆర్


అన్నమయ్య

కౌంట్‌డౌన్ షురూ!

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

25వ తేదీ వరకు కొనసాగనున్న కోలాహలం

ఏర్పాట్లలో మునిగితేలుతున్న అధికారులు, అభ్యర్థులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది. కేంద్ర ఎన్నికల కమి షన్ గురువారం ఎన్నికల నగారా మోగించనున్న నేపథ్యంలో జిల్లా అధి కార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్, ఎస్పీ నామినేషన్ల ఘట్టానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వ హణలో మొదటి అంకమైన నామినేషన్ల ఘట్టానికి తెరలేచింది. ఎపిలో మే 13న 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలను నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామి నేషన్ల ఉపసంహరణతో నామినేషన్ల ఘట్టం ముగియనుంది. అనంతరం సుమారు నెల రోజులపాటు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నిర్వహిం చుకునే అవకాశం కల్పించనుంది. అనం తరం మే 13న పోలింగ్, జూన్ నాలు గున నిర్వహించనున్న కౌంటింగ్‌తో ఎన్నికల ఘట్టం ముగియనుంది. జిల్లా కలెక్టర్, ఎస్పీలు ముందస్తు ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. మొదటి విడత కింద ప్రాథ మిక కసరత్తు పూర్తి చేశారు. మరోసారి పూర్తి స్థాయిలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావడం గమనార్హం. కడప, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం ఓటర్ల నమోదు ప్రక్రి యను పూర్తి చేసింది. కడప జిల్లాలో 16,16,509 మంది, అన్నమయ్య జిల్లాలో 14,02,808 మం దితో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేసిం ది. ఉభయ జిల్లాల్లోని 13 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఓటర్ల నమోదు ప్రక్రి య దగ్గర నుంచి వివిధ రాజకీయ పార్టీల నాయ కులతో సమావేశాలు నిర్వ హణ, ఎన్నికలకోడ్ ఉల్లంఘటన మొద లుకుని ఎన్నికల నిర్వహణకు అవస రమైన అవగాహన కల్పించింది. కడప జిల్లా లోని 2035 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన రిటర్నింగ్ అధి కారులు, పర్యవేక్షణ అధికారుల నియామకం ఇతర సెక్యూరిటీ మొదలగు ఏర్పాట్లలో నిమగ్నమైంది. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో టికెట్లు దక్కి ంచుకున్న అభ్యర్థులు నామినేషన్ల తేదీలను ఖరారు చేసుకోవడం, నామి నేషన్లు దాఖలు చేయడం దగ్గర నుంచి ఎన్నికల ప్రచారాలు మరింత ఊప ందు కునే అవకాశం ఉంది. కాంగ్రెస్ మినహా మిగిలిన రాజకీయ పార్టీలు పూర్తి స్థాయి లో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాయి. అభ్యర్థులు ఎన్నికల ప్రచార వేగం వేగవంతం చేసే అవకాశం కని పిస్తోంది. రాజకీయ పార్టీలు సైతం జిల్లాలోని పెం డింగ్ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

కనులపండువగా ధ్వజారోహణం


ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు - పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి అధికారులు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట


ఒంటిమిట్టలోని పురాతన చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బుధవారం ఉదయం ధ్వజా రోహ ణంతో శ్రీరామ నవమి బ్రహ్మో త్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు మిథు నలగ్నంలో పాంచరాత్ర ఆగమశా స్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహిం చారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ, ధ్వజారో హణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్టు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రధా నంగా ఏప్రిల్ 20న హనుమంత వాహనం, ఏప్రిల్ 22న కల్యాణో త్సవం, ఏప్రిల్ 23న రథోత్సవం, ఏప్రిల్ 25న చక్రస్నానం జరుగు తాయన్నారు. ఏప్రిల్ 22న సాయం త్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కల్యాణానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేపడతా మన్నారు. కల్యాణానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేపడ తామన్నారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ 2లో

2లో ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి

8లో సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి

8లో కమనీయం.. శ్రీసీతారాముల కల్యాణం

24న రాజంపేటకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాక





ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఉమ్మడి బహిరంగ సభలో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రానున్నారు. ఈ మేరకు కూటమి అభ్యర్థులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ దీపక్‌రెడ్డి పరిశీలించేందుకు రాజంపేటకు బుధవారం వచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన ఎబి.చంద్రారెడ్డి గార్డెన్స్‌లో టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, అసెంబ్లీ అభ్యర్థి సుగ వాసి సుబ్రహ్మణ్యంలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పత్రికలు, ప్రసార మాధ్య మాలు ఎన్డీఏ కూటమి భారీ విజయం సొంతం చేసుకో బోతున్నట్లు వెల్లడిస్తు న్నాయ న్నారు. జాతీయ మీడియా నిర్వహించిన 11 సర్వేలు సైతం రెండు నుంచి ఏడు పార్లమెంట్ స్థానాలలో మాత్రమే వైసిపి దక్కించు కుంటుందని సర్వేలు చెబుతున్నాయని వివరిం చారు. రెండు నెలలుగా వైసిపి గ్రాఫ్ పూర్తిగా పడిపోతూ వస్తోందని తెలిపారు. వైసిపి నేతలు జగన్‌కు తగిలిన గులకరాయితో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి అభ్యర్థులు అపారమైన ఆత్మవి శ్వాసంతో ఉన్నారని తెలిపారు. ఈ నెల 24వ తేదీన సుగవాసి నామినేషన్ ఘట్టానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పాల్గొంటున్నారని, రాజంపేటలో సాయంత్రం ఏర్పాటు చేయబోవు బహిరంగ సభకు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్, ఎస్పి


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ విసి హాలులో ఎస్పి సిద్దార్థ్ కౌశల్ తోకలిసి విజయ్‌రామరాజు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఎంపీ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంభందించి పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. ఈ ఎన్నికలో ఇవిఎం, వివి ప్యాడ్స్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతవరంలో పారదర్శకంగా నిర్వహించడానికి ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్, ఎంసిఎంసి బృందాలను సెక్టోరల్ అధికారులను నియమించామన్నారు. జిల్లాలో ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సంసిద్ధంగా ఉందని, ఈ ఎన్నికలలో ఆర్హత ఉన్న ప్రతి ఓటరును భాగస్వామ్యాన్ని చేయడానికి అన్ని సదుపాయాలను కల్పించామన్నారు. ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులు, తమ నామినేషన్ పత్రాలను 18 నుండి 25వ తేదీవరకు ప్రభుత్వ సెలవు దినములలో మినహా ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరుకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద దాఖలు చేసుకోవాలన్నారు. ఎంపీకి పోటి చేసే జనరల్ అభ్యర్థికి రూ.25 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.12,500 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలన్నారు. ఎమ్మెల్యేకు పోటీచేసే జనరల్ అభ్యర్థికి రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.5 వేలు చెల్లిం చాలన్నారు. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లా సరిహద్దుల్లోని అన్ని చెక్ పోస్టులతో పాటు గట్టి భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి వాహనాన్ని తనికీ చేసి అక్రమ నగదు, వస్తు రవాణా జరగకుండా కట్టుదిట్టం చేయడమైనదన్నారు. ఎవరైనా అధిక మొత్తంలో నగదు, బంగారు నగలు, వస్త్రాలు తదితర వస్తువుల కొనుగోలుకు సంబందించిన డాక్యుమెంట్లను దగ్గర ఉంచుకుని ప్రయాణించాల్సి వుంటుందన్నారు. పోలింగ్ స్టేషన్లలో పూర్తి స్థాయి భద్రత ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, అదనపు బలగాలు, వీలయితే ప్రత్యేక ఫోర్సును ఉపయోగిస్తామన్నారు. కంట్రోల్ రూములు 24 గంటలు అందుబాటులో ఉన్నాయన్నారు. మోడల్ కోడ్ అమలులో ఉండటం వల్ల జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలన్నారు.



రాములోరి దర్శనానికి బారులుతీరిన భక్తులు

కనులపండువగా...

(మొదటి పేజీ తరువాయి) ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీలనం నిర్వహిం చామన్నారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెప్పారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టది క్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్టు వివరిం చారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారా యణం చేశారు. కార్యక్రమంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, విజిఒ బాలిరెడ్డి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీరామనవమి నాడు రాములోరికి టిటిడి అధికారులు వేదమంత్రాలతో పట్టు వస్త్రాలను సీతారాములకు సమర్పించారు. అనంతరం గర్భగుడిలో అధిఆకెలె ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా నవమి వేడుకలు

ఒంటిమిట్టలోని కోదండరామాలయంలో శ్రీరా మనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఏకశిలపై వెలసిన సీతారామ, లక్ష్మణలను యాత్రికులు వేకువజాము నుండే దర్శించుకున్నారు. ఉత్సవ మూర్తులను వివిధ రాష్ట్రాల నుంచి తెచ్చిన పూలతో అలంకరించారు. అనంతరం ఉత్సవ మూర్తులను తిరుమాడ వీధిలో ఊరేగించారు.

కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జెఇఒ

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామిబ్రహోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లను టిటిడి జెఇఒ వీరబ్రహ్మంపరిశీలించారు. ఆలయంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో జెఇఒ చర్చించారు. కల్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

శేషవాహనంపై దర్శనమిచ్చిన కోదండరాముడు

శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన బుధవారం రాత్రి శేషవాహనంపై సీతాలక్ష్మణ సమేత శ్రీరాముల వారు. భక్తులను కటాక్షించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ నిర్వ హించారు. ఆలయ మాడ వీధుల్లో కేరళ వాయిద్యాలు, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలా టాలతో స్వామి వారిని కీర్తి స్తుండగా మంగళ వాయి ద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరి గింది. భక్తులు అడుగడగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.



శేషవాహనంపై ఊరేగిన కోదండరాముడు

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని జెబివిఎస్ ది ప్రిజర్వేర్ సేవ సమితి అధ్యక్షులు అశోక్ అన్నారు. బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పొట్టిపాటి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్తదానం చేయడం అభినందనీమని తెలిపారు. రక్తం అందక ఎంతో మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అశోక్ మాట్లాడుతూ ఆపోహలు వీడి రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వరప్రసాద్, కాశీ, సురేంద్ర, సిరిచందన, ప్రవళిక, యుగంధర్, రోహిత్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి

- రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో

వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

ప్రజాశక్తి-కడప

కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పక పాటిస్తూ నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజ కీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై డిఆర్వో గంగాధర్ గౌడ్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు గానీ, వారి ప్రతిపాదకులు గానీ నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనలను తప్పక పాటించాలన్నారు.యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, ఎక్స్పెండేచర్డెచర్ మానిటరింగ్ తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షి స్తున్నా యన్నారు. సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో పాటు ఎన్. సి.సి., స్కౌట్ గైడ్ ల సేవలను వినియోగించడం జరుగుతుందన్నారు. గుర్తించిన 527 క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఫోర్స్ భద్రతతో పాటు.. వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ బూతు వద్ద స్త్రీ, పురుషులకు వేర్వేరు క్యూలైన్లు సీనియర్ సిటీజన్లు, గరిణేలకు, వికలాంగులకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి.. అన్ని రకాల ఫారాలకు సంబం ధించి అభ్యర్థనలు పరిశీలించి పూర్తిచేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులకు అన్ని కేటగిరీల వారీగా సిబ్బందికి విధులను కేటాయించడం జరిగిందన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, హెచ్ఆర్ పాలసీ నియామక ఉద్యో గులకు మాత్రమే విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సచివాలయ వలంటీర్ల



మాట్లాడుతున్న విజయ్‌రామరాజు

సేవలను ఎక్కడ వినియోగించడం లేదన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ ఉద్యోగులైన సచివాలయ వెలౌర్ అసిస్టెంట్ల ద్వారా ఆయా సచివాలయాల్లోనే పంపిణీ చేశామన్నారు. ఓటింగ్ సమయంలో రాజకీయ పార్టీల తరపున పోలింగ్ కేంద్రంలో హాజరయ్యే ఏజెంట్లు గానీ, పార్టీ తరపు లేదా ఎవరైనా సరే ఎవిఎంలను డిస్ట్రబ్ చేసే చర్యలకు పాల్పడితే చట్టపరమైన శిక్షకు గరవ్వడమే కాకుండా రాజకీయ భవిష్యత్తును శాస్వితంగా రద్దు చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.హరిప్రసాద్(టిడిపి), కానుగ దానం (బీఎస్పీ), జి.లక్ష్మణ్ రావు (బిజెపి), బి.పాల్ సుధాకర్ (కాంగ్రెస్), ఎం.భారత్‌రెడ్డి (వైసిపి), డాక్టర్ బి.శ్రీనివాసులు, ఎం.తిరుమల్ రెడ్డి(ఆప్) మనోహర్ (సిపిఎం) పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థుల ప్రభంజనం



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ సూర్యరావు పేర్కొన్నారు. కార్పొరేటల్ కళాశాల విద్యార్థులకు దీటుగా తమ విద్యార్థులు మార్కులు సాధించారని చెప్పారు. ఆడుతూ పాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుకుంటూ ద్వితీయ సంత్సరంలో 900/1000 మార్కులు 98 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 400 పైగా మార్కులు 102 మంది సాధించారని పేర్కొన్నారు. తహరా పర్వీన్ బైపిసిలో 975 మార్కులు సాధించి కాలేజీ మొదటి స్థానంలో నిలిచారని చెప్పారు. ఎంపిసిలో కె.లహరి 966, సిఇసిలో టి.దుర్గా 959, కె నందిని 954, సిఎస్‌సి నస్రీన్ సుల్తానా 950, సిజిఎ మహబూబ్‌బీ 950 మార్కులు సాధిం చారని తెలిపారు. మొదటి సంవత్సరంలో సిఇసిలో ఆయిషా 469, ఎంపిసిలో కె.లహరి 459, ఇష్రత్ ఖానం 427, హెచ్ఇసిలో టి.నవ్యశ్రీ 459, సిఇసిలో టి.కళ్యాణి 462, శ్రావణి 468, శ్రీలక్ష్మి 478 మార్కులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రిన్సిపల్, అధ్యాపకుల అభినందించారు.

మదనపల్లె అభివృద్ధికి కృషి చేస్తా : 'మల్లెల'

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం మదనపల్లిలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల నిర్వహించిన ప్రజాన్యాయ బస్సుయాత్ర విజయ వంతానికి కృషి చేసిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం తదేమని ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలైన వైసిపి, టిడిపి, బిజెపిలకు ప్రజల దగ్గరకు వచ్చి ఓటు అడిగే నైతిక విలువ లేదన్నారు. ప్రశాంతతకు మారుపేరైన మదనపల్లిలో భూ కబ్జాలు, దాడులు, ప్రశ్నించే వారిపై ప్రత్యేక పోలీసు కేసులు పెట్టి భయబ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇలాంటివారు ప్రజల వద్దకు వచ్చి ఎలా ఓట్లు అడుగుతారని పేర్కొన్నారు. తాను ఇప్పటికే మల్లెల ఫౌండేషన్ ద్వారా విద్యా ర్థులకు ఉచిత పుస్తకాలు, వైద్య శిబిరాలు, దేవాలయాలకు, మసీదులకు, చర్చలకు గ్రానైట్ ఇవ్వడంతోపాటు ఆర్థిక సహాయాలు కూడా చేయడం జరిగిందన్నారు. తాను కేవలం ప్రజాసేవ కోసమే



మాట్లాడుతున్న మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి

రాజకీయాలకు రావడం జరిగిందన్నారు. ప్రజా సేవ చేసేందుకు కోసం వచ్చిన తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మదనపల్లెను ప్రశాంత వాతావరణంలో నిలుపేందుకు కోసం ప్రత్యేక కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. సమావేశంలో సురేంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నగరంలో కేంద్రబలగాలు కవాతు

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బుధవారం నగరంలోని టూటౌన్ పరిధిలోని పలు ప్రాం తాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప టూ టౌన్ సిఐ జి.ఇబ్రహీం ఆధ్వర్యంలో నకాష్, అగాడి, సాయిపేట, వక్కలపేట, యానాది కాలనీలోని ప్రధాన రహదారుల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా సిఐ మా ట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తు న్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాం తిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిం చారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కడప టూ టౌన్ ఎస్ఐ సంజీవ రాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత ద్రోహులకు జగన్ ఆశ్రయం : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

దళిత ద్రోహులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశ్రయం కల్పిస్తున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారని తెలిపారు. 1996లో జరిగిన శిరోముండనం కేసులో విశాఖపట్నం కోర్టు వెలువరించిన తీర్పులో వైసిపి నాయకుడు తోట త్రిమూర్తులకు శిక్ష విధించిందని పేర్కొన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై జగన్ ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారని తెలిపారు. దళితుడిని చంపిన అనంతబాబను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

శిల్పారామంలో నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని శిల్పారమంలో శ్రీ రామనవమి సందర్భగా విద్యార్థులు నృత్యప్రదర్శన నిర్వహించారు. వర్షిణి డ్యాన్స్ అకాడమి బృందం జానపద, సీనిగీతాలకు డ్యాన్స్ చేశారు. కార్యక్రమాలను ఎఒ మునిరాజ్ పర్యవేక్షించారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

గొర్రెలను కబళిస్తున్న దొమ్మ వ్యాధి

◆ 24 జీవాలు మృత్యువాత
◆ ఆందోళన చెందుతున్న గొర్రెల కాపరులు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని డి.రాచపల్లి పంచాయతీలోని పెద్ద మాదిగపల్లెలో నాలుగు రోజుల నుంచి దొమ్మ వ్యాధితో గొర్రెలు, పొట్టేళ్లు, మృత్యువాత పడుతున్నాయి. వ్యాధి ఏమిటో, ఏ మందులు వాడాలో అర్థం కాక గొర్రెలకాపరులు లబోదిబో మంటున్నారు. చింతాతి అనసూయమ్మకు చెందిన పది గొర్రెలు, వీరనాగులకు చెందిన 8 గొర్రెలు, వెంకటసుబ్బయ్యకు చెందిన 6 గొర్రెలు మృతి చెందాయి. ఇప్పటివరకు 24 గొర్రెలు మృతి చెందాయని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రోజే 20 గొర్రెలు మృతి చెందాయని తెలిపారు. గొర్రెలకు కళ్లు, శరీరం పచ్చబడి శరీరమంతా మంటతో తటుక్కోలేక పరుగులు తీసి ఒక్కసారిగా అడ్డంపడి మృతిచెందు తున్నట్లు గొర్రెల కాపరులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా చంటి బిడ్డల్లా సాకుకున్న మూగజీవాలు కళ్లెదుటే గుట్టలు గుట్టలుగా చని పోవడంతో గొర్రెల కాపరులు బోరున విలపిస్తున్నారు. గ్రామాల్లో పశు వైద్యుల పర్యవేక్షణతో పాటు వైద్యశిబిరాలను నిర్వహించి జీవాలను కాపాడాలని కోరుతున్నారు. విషయం తెలుసుకున్న పశువైద్యులు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో పశువులను పరీక్షించి టీకాలు వేశారు. వేసవిలో పశువుల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల కాపరులు ఉదయాన్నే 6 గంటలకు వెళ్లి 9.30 లోపల ఇంటికి చేరుకోవాలన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు వెళ్లి సాయంత్రం ఏడు వరకైనా పర్యావేరని చెప్పారు. ఇంటిదగ్గర పరిశుభ్రమైన నీటిని తగినంత మోతాదులో అందించాలన్నారు.. వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలని సూచించారు. గొర్రెలకు ఇలాంటిసమస్యలు వస్తే దగ్గరలోని పశువైద్యున్ని సంప్రదించాలని పశువుల కాపరులకు తెలిపారు. కార్యక్రమంలో ఎహెచ్‌ఎ శశాంక్, నాగేంద్ర, గణేష్ పాల్గొన్నారు.


గొర్రెలకు పరీక్షిస్తున్న పశువైద్యులు డాక్టర్ నాగరాజు


పట్టుబడిన నాటుసారా ఊటతో ఎస్ఇబి బృందం

200 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పీలేరు

200 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేసి 30 కేజీల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) సిఐ శ్యాంప్రసాద్ తెలిపారు. తమ కార్యాలయానికి అందిన సమాచార మేరకు బుధవారం మండలంలోని జాంద్ల పంచాయితీ, ఆవులయ్యగారిపల్లికి తూర్పు, ఉత్తర దిశన రెండున్నర కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో, నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు చేశామని చెప్పారు. నాటు సారా తయారి కోసం సిద్ధం చేసి ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి అక్కడే ధ్వంసం చేశామని సిఐ శ్యాంప్ర సాద్ తెలిపారు. నాటుసారా తయారీకి విని యోగించే 30 కేజీల బెల్లం కూడా స్వాధీ నం చేసుకున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ ఇబి ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగా నంద, సుధాకర్, సురేష్, గిరిబాబు పాల్గొన్నారు.


ప్రమాదానికి గురైన ట్రాక్టర్, బైక్

ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ఢీ

- యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-పీలేరు

ద్విచక్ర వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన పీలేరు మండలంలో చోటు చేసుకుంది. బుధవారం జరిగిన ప్రమాద వివరా లిలావున్నాయి. మండలంలోని కావ లిపల్లె పంచా యతీ, కురవపల్లెకు చెందిన ఎం. మనోహర్ (25) ద్విచక్రవాహనంలో తన స్వగ్రామం నుంచి పొంతలచెరువుకు బయలు దేరాడు. పొంతలచెరువు క్రాస్ వద్ద వెనుకవైపు నుంచి ఇసుక ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో మనోహర్ తీవ్రంగా గాయ పడ్డాడు. స్థానికుల సాయంతో బాధితుడిని చికిత్స కోసం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి పంపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు.

అక్రమ మద్యం కేసులో ఒకరు అరెస్టు

రామసముద్రం : కర్ణాటక అక్రమ మద్యం కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కెసి పల్లె పంచాయతీ జోగిండ్ల గ్రామానికి చెందిన మునిరామయ్య కుమారుడు జోగిరమేష్ అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న క్రమంలో కర్నాటక బార్డర్ చెక్ పోస్టు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.7500విలువ చేసే రెండు బాక్సులు కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

సిఎం జగన్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం


ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బుధవారం మండలంలోని కుక్కలదొడ్డి, బాలుపల్లె గ్రామాలలో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి,ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జడ్‌పిటిసి రత్నమ్మ, ఉప సర్పంచ్ తోటశివ సాయి, అంబటి మురళీ, కొర్రెడ్డి సిద్దయ్య, సుధాకర్ రాజు సర్పంచ్ శ్రీరామ్ వినోద్, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, షఫీ, జహంగీర్, పెంచల్‌రెడ్డి, రమణారెడ్డి కరిముల్లా, నాగరాజు, రావూఫ్,రాజేశ్వరి,అరుణ పాల్గొన్నారు.

తోట త్రిమూర్తులకు కఠిన శిక్ష విధించాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి-రాయచోటి

దళితులకు శిరోముండనం కేసులో 27 ఏళ్లకుపైగా విచారణ సాగిన తర్వాత విశాఖ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు నేరం చేసినట్లుగా నిర్ధారించి తీర్పు ఇచ్చిందని, తోటత్రిమూర్తులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. అంకన్న డిమాండ్ చేశారు. బుధవారం పట్టణం లోని ప్రతిభా జూనియర్ కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1996 డిసెంబర్ 29న ప్రస్తుత కోనసీమ జిల్లా రామ చంద్రా పురం మండలం వెంకటాయపాలెంలో ఈ ఘటన చోటుచేసు కుందన్నారు. ఈ కేసులో వైసిపి ఎమ్మెల్సీ మండపేట, ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు నిందితుడిగా ఉన్నారని అన్నారు. 28 ఏళ్లపాటు ఈ కేసు విచారణ కొనసాగగా 148 సార్లు వాయిదా పడిందన్నారు. తోట త్రిమూర్తులకు శిక్ష విధించాలని దళితులకు న్యాయం చేయాలని ఇంత సుదీర్ఘకాలం పాటు పట్టుదల గా పోరాడిన దళిత, ప్రజాస్వామిక విప్లవ శక్తుల పట్టుదలను అభినందిస్తున్నామని అన్నారు. తోట త్రిమూర్తులకు విధించిన శిక్ష సరిపోదని రాష్ట్ర ప్రభుత్వం పై కోర్టుకి అప్పీలుకు వెళ్లి ఏడు సంవత్సరాలకు పైగా శిక్షపడే విధంగా చూడాలని దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో పిడిఎస్‌యు పట్టణ నాయకులు ప్రసాద్, వాసు దేవ నాయక్, జస్వంత్ రెడ్డి,పవన్ రెడ్డి,ఖాదర్ భాషా, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంకన్న

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

'శస్త్రచికిత్సకు ఆర్థిక సాయం చేయండి' అనే శీర్షికతో బుధవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. పిటిఎం మండలం,మల్లెల పంచా యితీకి చెందిన తలారిరాజు ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలుకి తీవ్ర గాయమైంది. గతంలో రాజుకి కాలు దెబ్బతినగా శస్త్రచికిత్స చేసి రాడ్ వేశారు. తిరిగి అదే కాలు దెబ్బతి నడంతో తిరుపతిలో రమాదేవి ఆస్పత్రిలో వైద్యులు కాలులోని రాడ్డు దెబ్బతిందని, సర్జరీ నిమిత్తం దాదాపు యాభై వేలు అవుతాయని తెలిపారు. నిరుపేదలైన రాజు కుటుంబ సభ్యులు ఆపరేషన్ కోసం దాతల సహాయాన్ని కోరారు. స్పందించిన యంగ్ ఇండియా సేవాసమితి ఫౌండేషన్ సభ్యులు తమ వంతు సాయంగా రాజుకుటుంబ సభ్యులకు రూ.5 వేలు అంద జేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో సాటి మనిషికి ఆపద వస్తే మానవతా దృక్పథంతో సాయం అందించాలని తెలిపారు.మరింత మంది దాతలు ముందుకొచ్చి రాజు శస్త్రచి కిత్సకు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్


మజ్జిగ పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు

ప్రింటింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 28 రోజులుగా నిర్వ హిస్తున్న చలి వేంద్రం లో బుధవారం శ్రీరా మనవమి పర్వ దినాన్ని పురస్క రించుకుని మంచినీటితోపాటు చల్లటి మజ్జిగను కూడా పంపిణీ చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని బాటసారుల కొరకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపాశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పి.వెంకటరమణ, రాధాకృష్ణారెడ్డి, రామచంద్రయ్య, నరసారెడ్డి, వెంకటరామిరెడ్డి, సుబ్బారావు, నందకిషోర్, మెంటా సత్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌జె వెంకటేష్

బిసిల సంక్షేమమే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వైసిపి అరాచక పాలనకు చరమ గీతం పాడుదామని రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు. ముష్టూరు గ్రామం లోని వలసపల్లెలో మాజీ సర్పంచ్ రమణ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి అభివృద్ధి టిడిపితోనే సాధ్యపడుతుందని అన్నారు. టిడిపి అంటే బిసిలు, బిసిలు అంటే టిడిపి అని వివరిం చారు. బ్యాక్వర్డ్ క్లాస్‌గా ఉన్న బిసిలను బ్యాక్ బోన్‌గా మార్చింది టిడిపినేనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి టిడిపి హయాం లో ఉన్న ఆదరణ పథకం రద్దు చేయడం ద్వారా బిసిలకు అన్యాయం చేశాడని, తెలుగుదేశం పార్టీ బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తే నేడు దానిని తగ్గించి బీసీలకు అన్యాయం చేయడం ద్వారా స్థానిక సంస్థలలో 6 వేలు పదవులు కోల్పోయారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో దళితులపైన అనేక దౌర్జన్యాలు జరిగాయని, ఇటువంటి అరాచక పాలనకు ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట బిసి మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, మాజీ మండలాధ్యక్షులు రాజన్న, మేష రామకృష్ణ, మల్లికార్జున, శ్రీపతి, మాజీ సర్పంచ్ రమణ, జగదీష్, జయన్న, సుధాకర, మాజీ సర్పంచ్ రఫీ, అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-బి.కొత్తకోట


మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్ర ప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధ్యమని, ప్రత్యేక హోదా ఇచ్చే చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ తమదేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండకిందపల్లి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బుధ వారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ సెకండ్ ఇన్నింగ్స్ మొద లైందని అన్నారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వై.ఎస్. షర్మిలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎపిసిసి అధ్యక్ష బాధ్యతలను అప్పగించిందని తెలిపారు. ఈ నిర్ణయమే కాంగ్రెస్ విజయానికి నమ్మకం చేకూరిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోతోపాటు షర్మిల బస్సు యాత్రతో పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే రెండులక్షల రైతు రుణ మాఫీ, నిరుపేద ఇంటి పెద్ద మహిళకు నెలకు రూ.8333 అందజేయడం ద్వారా సంవత్స రానికి లక్ష, ఐదేళ్లకి ఐదు లక్షలు అవుతుందని అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు ఇంటి నిర్మా ణాలు చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజలు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.

హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోండి

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న గురుకుల పాఠశాలల్లో 5,6,7,8 తరగతులకు ఈనెల 25న ఉదయం 10 గంటలకు జూనియర్, డిగ్రీ కళాశాల కొరకు అదే రోజు మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ అన్నమయ్య జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్. ఎం.చెన్న కేశవులు తెలిపారు. ఆ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు aprs.apcfss.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 17 నుంచి అప్లికేషన్ ఐడి నెంబర్, పుట్టిన తేదీ సహాయంతో హాల్ టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే వారికి కేటాయించిన పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్‌లో సరైన సమాధానాన్ని పెన్సిల్‌తో కాకుండా పెన్నుతోనే బబుల్ చేయాలన్నారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోలేని అభ్యర్థులు సందేహాల నివృత్తి కొరకు గ్యారంపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌ను 8712625076 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.



వైసిపికి రాజీనామా చేసిన నాయకులు

రాజంపేటలో వైసిపికి షాక్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటలో వైసిపి కి బిగ్ షాక్ తగిలింది. రాజంపేట వైసిపి ముఖ్య నేతలు బుధవారం తమ పదవులు, పార్టీకి కూడా రాజీనామా చేశారు. రాజంపేట మైనార్టీ నేత గండికోట గుల్జార్‌బాషా రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి, పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. నందలూరుకు చెందిన భువనబోయిన లక్ష్మీనరసయ్య రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. మైనార్టీ నాయకుడు సయ్యద్ అమీర్ వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు.



డిఎస్‌పితో మాట్లాడుతున్న ఇఆర్ఒ రాఘవేంద్ర

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

-ఇఆర్ఒ రాఘవేంద్ర

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మే నెల 13న జరగనున్న సాధారణ ఎన్నికలకు బుధవారం నుంచి నామినేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుందని ఇందుకు అన్ని విధాల సిద్ధం చేసినట్లు ఇఆర్ఒ రాఘవేంద్ర విలేకరులకు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయదలచిన వారు గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల లోపు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. మదనపల్లి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, సిఐ మధు లు ఇఒఆర్ఒతో చర్చలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది గనుక ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. ఇఆర్ఒ కార్యాలయం నూరు మీటర్ల వరకు జనాలు ఉండకూడదని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

అన్నదానం గొప్పది

కడప : కడప నగరంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ అనాచి విద్యాలయంలో మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ 7వ వర్ధంతి సందర్భంగా బుధవారం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషావలి మాట్లాడుతూ పేదవారికి సేవ చేయాలన్న తపన కలిగిన వ్యక్తి రాజశేఖర్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి చనిపోయి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు అన్నదానము సేవా కార్యక్రమాలు నిర్వహించడం మార్గదర్శకం పేర్కొన్నారు కార్యక్రమంలో నరేంద్రనాథ్, శ్యామ్ మంచాల,ఖయుమ్ ఖాన్,బండారు జాన్ పాల్గొన్నారు.

ప్రజా పాలన మళ్లీ తెచ్చుకుందాం

-డిప్యూటి సిఎం అంజద్‌బాషా

ప్రజాశక్తి -కడప

ప్రజా పాలన మళ్లీ తెచ్చుకొని వైసిపిని గెలిపించుకుందామని డిప్యూటి సిఎం అంజద్‌బాషా పేర్కొన్నారు. బుధవారం 34 వ డివిజన్ కార్పొరేటర్ అలీ అక్బర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలను, ప్రజలను వైసిపిని గెలిపించాలని కోరారు. 34వ డివిజన్ భారతి శివలింగం బీడీ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

పొరకలే వారి జీవనాధారం

- బ్యాంకు రుణాలకు నోచుకొని ఎరుకల కులస్తులు
- యంత్రాలు ఏర్పాటుకు బ్యాంకు రుణాలు ఎంతో అవసరం



యంత్రాలతో పొరకల తయారు చేస్తున్న మహిళ

ప్రజాశక్తి- కలకడ

వ్యాపారమే తమకు జీవనాధారం అని ఎరుకల కులస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే..మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీ ఎర్రయ్య గారి పల్లెకు సమీపంలో ఉన్న ఎస్‌టి కాలనీలో సుమారు 70 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. వీరికి జీవనాధారం వారు తయారు చేసిన పొరకలను ఇతర రాష్ట్రాలలో అమ్ముకొని జీవించడమే అనాదిగా వస్తున్న వృత్తి. వీరు పరకాల తయారీకి కావలసిన ఈత ఆకుల కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వెళ్లి తెచ్చుకుని తమ ఇండ్ల వద్ద ఏర్పాటు చేసుకున్న పొరకాల తయారీ యంత్రాలు ఆధారం చేసుకుని పరకలను తయారు చేసి, వాటిని ఇతర రాష్ట్రాలకు వెళ్లి అమ్ముకోవడం జరుగుతున్నట్లు తెలిపారు.ఈత ,తాటి ఆకులను తేవడానికి ఆర్థిక ఇబ్బందులే కాకుండా సొంత కష్టముతో కూడిన పనిగా వారు తమ బాధలను చెప్పుకుంటున్నారు. ఎంతో కష్టముతో పరకలను తయారుచేసి వాటిని అమ్మిన తమ కష్టానికి ఫలితంగా సొమ్ము మిగలడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శ్రమపడి తయారుచేసిన పలకలను ఇతర రాష్ట్రానికి వెళ్లి అమ్ముకోవడం జరుగుతున్నట్టు తెలిపారు. ఒక్కొక్క పరక సుమారు 30 రూపాయలు అమ్మవలసి వస్తున్నదని రోజుకు నూరు నుంచి 150 పలకలు తయారు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వీటి తయారీకి ఖర్చు కూడా పెద్ద మొత్తంలో ఉంటుందని వారు వాపోయారు .పరకాల తయారీ మిషన్ వద్ద ఏమాత్రం ఆదమర్చిన చేతులు, కాళ్లు గాయాలయ్యే ప్రమాదాలు ఉన్నట్లు వారు తెలిపారు. ఇంత జరుగుతున్న ఎంతోమందికి బ్యాంకు రుణాలు ఇస్తున్నప్పటికిని తాము ఎస్‌టి కులంలో ఉన్నప్పటికీ బ్యాంకు నుండి ఇంతవరకు రుణాలు సైతం నోచుకోలేదని వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతో మంది రాజకీయ నాయకులు మారుతున్నప్పటికీ మా జీవితాలలో మార్పు రాలేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో మా కాలనీలకు వచ్చి మాకు ఓట్లు వేస్తే, అది చేస్తాం ,ఇది చేస్తాం అంటూ మభ్యపెట్టి అనంతరం గద్దె ఎక్కిన తర్వాత మా వైపు చూచిన నాయకులే లేరని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరికి బ్యాంకు రుణాలను ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరకల తయారీ యంత్రాలను ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు నుంచి రుణాలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తమ బాధను వెల్లబోస ుకున్నారు. ప్రభుత్వాలు ఎస్‌టి కాలనీ పై దృష్టి సారించి వారికి రుణాలు ఇప్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

స్వార్థ రాజకీయాల కోసం బలహీన వర్గాలు బలి

-ప్రజాసంఘాల డిమాండ్

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసం కోడి కత్తి డ్రామాలు తలపించే విధంగా గులకరాయి డ్రామాలు ఆడుతున్నాడని పోలీసుల అక్రమంగా అదుపులోకి తీసుకున్న వడ్డెర యువకులను తక్షణ విడుదల చేయాలని జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గులకరాయి డ్రామాకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఒపిడిఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య, ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన సతీష్ తోపాటు మరికొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురి చేస్తూ బలవంతంగా చెయ్యని నేరాన్ని ఒప్పిస్తున్నారని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మైనర్లు అయిన వడ్డెర పిల్లలకు ముఖ్యమంత్రి స్థాయి జగన్మోహన్ రెడ్డి పై కక్షగట్టి గులకరా విసరాల్సిన అవసరం ఏమిటని వారు ప్రశ్నించారు. అప్పులు కుప్పలు చేసి ప్రజలకు బిస్కెట్లు వేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి అభివ ృద్ధి మాటలు మరిచిపోయిన ముఖ్యమంత్రి సానుభూతి డ్రామాలతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. 2019లో కోడి కత్తి శీనును బలి చేసి ఐదు సంవత్సరాలు పాటు బెయిల్ రాకుండా చేసి క్షమించడానికి నేరం చేశాడని ఇప్పుడు మళ్లీ గులకరాయి డ్రామాలు ఆడుతూ అమాయకులైన వడ్డెర యువకులను బలి చేయాలని చూస్తున్నాడని తెలిపారు. నేరంతో ఎలాంటి సంబంధం లేని అమాయకులైన వడ్డెర యువకులను తక్షణ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉదయం చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డి.నాగముని, ఎపివడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు జీవానందం, చంద్రశేఖర్, మారుతి, రజక సంఘం నాయకులు రమేష్, శ్రీనివాసులు, కుంచపు రెడ్డయ్య,రామక ృష్ణ దేవరాజులు, పల్లపు శీను, పామయ్య, కురపోతుల రెడ్డప్ప పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే విజయం సాధ్యం



కార్యకర్తలతో మాట్లాడుతున్న షాజహాన్‌బాషా

ప్రజాశక్తి - రామసముద్రం

సమిష్టి కృషి వల్లే విజయం సాధ్యమని టిడిపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. బుధవారం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ గౌడ్ నివాసంలో కూటమి ఉమ్మడి అభ్యర్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషి తోనే విజయం సొంతం చేసుకుంటామని పేర్కొన్నారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన ఆరు గ్యారంటీ ప్రతి ఇంటింటికీ చేరేలా కృషి చేస్తామన్నారు. ఈ నెల 19న మదనపల్లిలో టిడిపి ఉమ్మడి అభ్యర్థి తరపున నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి బారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రామసముద్రం లోని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి రామసముద్రం మండలం తరపున అత్యదిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో గౌనివారి శ్రీనివాస్ గౌడ్,మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు, మాజీ జెడ్పీటీసీ శివ శంకర్, ప్రశాంత్ రెడ్డి, టేకుపల్లి రామ్మూర్తి, బిజెపి నాయకులు కృష్ణమూర్తి,ఇంజిం ఆనంద కుమార్, బద్రీనాథ్,బందిలి శివ, నరసాపురం శ్రీనివాస్, పవన్, లోకేష్,అరికెల రెడ్డెప్ప, శ్రీకాంత్ చింపరపల్లె,జనసేన నాయకులు చంద్రశేఖర, విశ్వనాథ్, టీస్టాల్ జన, రమేష్ మట్లవారిపల్లి క్రిష్ణప్ప,నారేపల్లి శ్రీనివాసులు , మురగేష్ , శివారెడ్డి, హెూటల్ నారిస్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కడప

కడప శంకరాపురంనికి చెందిన శ్రీ సూర్య డెవలపర్స్ అధినేత కంచి సురేంద్ర నాథ్ (సూరి) జన్మదిన సందర్భంగా బుధవారం కడప నగరంలోని జడ్‌పి కాంపౌండ్ లోగల ప్రేమాలయ నిరాశయుల వసతి గృహంలో వైయస్ జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, వైసిపి నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కంచి సురేంద్రనాథ్ (సూరి) జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శంకరాపురానికి చెందిన సూరి జన్మదిన వేడుకలు నిరాశ్రయుల నడుమున జరుపుకోవాడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. భగవంతుని ఆశీస్సులతో మీలాంటి పెద్దల దీవెనలతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని వ్యాపార రంగంలో దినదిన అభివ ృద్ధి చెందుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ, వారి సోదరుడు సురేంద్రనాథ్‌కు నిరాశ్రయుల వసతి గృహం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అభాగ్యులకు ప్రతి ఒక్కరూ చేయూత నివ్వాలని కోరారు. ఎటువంటి ఆసరా లేని వారికి మనవంతుగా సహాయ సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో శంకరాపురం అశోక్ కుమార్, క ృష్ణారెడ్డి, వల్లి భాష (బొమ్మన్), శివ శంకర్,మాధవరెడ్డి, ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గ ృహం నిర్వహకులు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో అభివృద్ధిపనులను కార్పొరేషన్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ పరిశీలించారు. బుధవారం టిజిపి పార్క్, గాంధీ ప్లాజా, మున్సిపల్ స్టేడియం, నానాపల్లె రోడు, దేవుని కడప టాయిలెట్స్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. టిజిపి పార్కులో విద్యుత్ కనెక్షన ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డిజైన్ ప్రకారం పనులను పూర్తి చేయాలని తెలిపారు. గాంధీ ప్లాజాలో పనులను పరిశీలించారు. ఒటిఎ ఆర్టిఫిషల్ గ్రాస్ ఏర్పాటు చేయించాలని చెప్పారు. మిస్ట్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని కేర్బ్ స్టోన్ పనులను పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల చివరినాటికి గాంధీ ప్లాజా సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్, టౌన్‌ప్లాన్ అధికారులు పాల్గొన్నారు.



పనులపై ఆరా తీసుకున్న కమిషనర్



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 22వ వార్డు విలియమ్స్ నగర్ కాలనీవాసులు బుధవారం వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్న కాలనీవాసులు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌తోనే నడవాలని వైసిపిలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని గెలిపించుకుని సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా తామంతా కలిసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే, నాయకులు

సోమాపురం ఎస్‌సి కాలనీ వాసులు..

చాపాడు : మండల పరిధిలోని సోమాపురం ఎస్‌సి కాలనీ వాసులు సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సమక్షంలో టిడిపి నుంచి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైసిపికే పట్టం కట్టబోతున్నారన్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య, భైరవ, ఇంద్ర, సింహాద్రి, గణేష్, సునీల్, బ్రహ్మయ్య పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎస్.నాగిరెడ్డి, సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్.రఘురామిరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి - చాపాడు



సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మైదుకూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే ఎస్. రఘు రామిరెడ్డి గురు వారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మైదుకూరు తహ శీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్ర మోహన్‌కు నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు. ఆ మేరకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పాల్గొంటారని నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే తనయులు ఎస్.నాగిరెడ్డి, ఎస్. అశోక్ కుమార్‌రెడ్డి, ఎస్.శ్రీనువాసులరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు వైసిపి నాయకులు పేర్కొంటున్నారు.

మురుగు నీటిలోనే కాంక్రీట్ పనులు

ప్రజాశక్తి - వేంపల్లె



వేంపల్లెలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రయినేజీ కాలువ పనులు జరుగుతున్నాయి. కాలువ కోసం పునాదులు తీశారు. వాటిల్లో మురుగు నీరు నిల్వ ఉన్నప్పటికీ ఆ నీటిలోనే కాంక్రీట్ వేసి పనులు చేస్తున్నారు. మురుగు నీరు తొలగించకుండా పనులు చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల నాణ్యత కొరవడిందని పలువురు ఆరోపిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లెలో పులివెందుల- కడప ప్రధాన రహదారి పనుల కోసం రూ.37 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. మురుగు నీటిలోనే కాంక్రీట్ వేయడంతో పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తుడడంతో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో అధికారుల పర్యవేక్షణ అంతంతా మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లు పనులు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పనులు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పునాదుల్లో ఉన్న మురుగు నీటిని తొలగించిన తర్వాత డ్రయినేజీ కాలువల కాంక్రీట్ పనులు చేయాల్సి ఉందని, అందుకు విరుద్ధంగా పనులు చేస్తున్నారనే విమర్శిలున్నాయి. మురుగు నీటిలోనే కాంక్రీట్ వేసి పనులు చేయడం వల్ల డ్రయినేజీ కాలువ నాణ్యత లోపించి త్వరగా దెబ్బ తినే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా మురుగు నీటిలో కాంక్రీట్ పనులు చేయకుండా చర్యలు తీసుకొంటామని తెలిపారు.

అగ్నిప్రమాదాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు పట్టణంలోని మోడంపల్లిలో మహిళలకు గ్యాస్‌కు సంబంధించిన అగ్నిప్రమాదాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ ఇంటిలో గ్యాస్ లీక్ అయినట్లు అనిపిస్తే ఇంటిలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయరాదన్నారు. గ్యాస్ బయటికి పోవడానికి వీలుగా కిటికీలు తలుపులు నెమ్మదిగా తీయాలని సూచించారు. అదనపు వాయుబండ ఉన్నట్లయితే దాన్ని వంటగదిలో కాకుండా బయట పెట్టాలన్నారు. వంట పూర్తి చేసిన ప్రతిసారి రెగ్యులేటర్ ఆఫ్ చేయాలన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో తప్పనిసరిగా గ్యాస్ ఆఫ్ చేయాలని, ఎక్కువ రోజులు ఇంటి నుంచి బయటికి వెళితే రెగ్యులేటర్‌ను పూర్తిగా తీసివేయాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సీనియర్ లీడింగ్ ఫైర్ మెన్స్ సాంబశివారెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ శ్రీనివాసులు, ఫైర్‌మెన్ కరిముల్ల, హోంగార్డ్ సంజీవరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం : ఎమ్మెల్యే



ప్రచారం చేస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పేదల సంక్షేమం కోసం జగనన్న వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామం రాజీవ్ నగర్ కాలనీ 10వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో నవరత్నాలను కులం, మతం, వర్గం అనే భేదం లేకుండా అందరికీ చేర్చారన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు అందని ఇల్లులేదని తెలిపారు. ఈ ప్రభుత్వం వలన ప్రతి పేదకు న్యాయం జరిగిందంటేనే ఓటు వేయాలని తమ అధినేత జగన్ అంటున్నారని, ఇలా చెప్పి ఓటు అడిగే ముఖ్యమంత్రి ఇప్పటి వరకు దేశ చరిత్రలోనే లేరన్నారు. జగనన్న మీద నమ్మకం ఉంటే తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని సుధీర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, ఆమె భర్త వెంకటరమణ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, పాల సంజీవ రాయుడు, పాల శంకర్, నాగేశ్వర రెడ్డి, గజ్జల లక్షుమయ్య, యోబు, బడిగించల చంద్రమౌళి, గూడెం చెరువు, రాజీవ్ నగర్ కాలనీ వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న వైసిపికి చెందిన 30 కుటుంబాలు బుధవారం టిడిపిలో చేరాయి. విజయభాస్కర్ రెడ్డి (బుజ్జి), చౌడయ్య, బాబు, కమలాకర్, శ్రీనివాసులు, కార్తీక్, ఖలీల్ బాషా, ప్రకాశం, ప్రభుదానం, మోహన్, శివ, మునీర్, సుబ్బరాయుడు, శివయ్య, రామాంజీతోపాటు మరికొన్ని కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి ఎన్‌డిఎ కూటమి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి విధానం నచ్చక టిడిపిలోకి వలసలు వస్తున్నారని చెప్పారు. పులివెందులలో టిడిపికి మంచి ఆదరణ ఉందన్నారు. టిడిపి ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఎస్పీ జయరామిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, ఆర్‌వి రమేష్, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, వేమా నారాయణ, మడక శ్రీనివాసులు, రెడ్డి కిషోర్, డివి సుబ్బారెడ్డి, పిపి చెంద్రాయుడు, వెంకటస్వామి, వీరబద్ర, యాసిన్, జబిబుల్లా, గోగుల మల్లికార్జున, మారుతి, ఈశ్వరయ్య, వెంకటయ్య, వల్లెపు రమణ, పోతిరెడ్డి శివ పాల్గొన్నారు.



టిడిపిలో చేరినవారితో బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి



చలివేంద్రం ప్రారంభానంతరం యూత్ సభ్యులు

మాధవరాయ స్వామి యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - మైదుకూరు

స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి యూత్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడం వల్ల చల్లని తాగు నీరు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. శ్రీరామ నవమి పండగ సందర్భంగా చలివేంద్రం ప్రారంభానంతరం పానకం, వడపప్పు పంచిపెట్టారు. సునీల్, సత్య, చిన్ని, చంటి, సిద్దయ్య, నాగేంద్ర, అంజి, కిషోర్, మాధవరాయ స్వామి యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గోపీనాథ్

ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : బుశెట్టి ధనలక్షుమ్మ శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చల్లటి మంచినీరు, మజ్జిగ చలివేంద్రన్ని బుశెట్టి గోపినాథ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ఎండ ప్రభావం ఎక్కువగా ఉండడం వల్ల తాము ప్రతి సంవత్సరం నీళ్ల, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శూలం శివప్రసాద్, మేనేజర్ రమణ, కొండయ్య పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - చాపాడు

ఎన్నికల సందర్భంగా అసత్య ప్రచారాలు, ప్రజలను రెచ్చగొట్టే మాటలను ప్రచారం చేయడం సోషల్ మీడియాలో వార్తలు వస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కొండారెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులలో అడ్మిన్లుగా ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇబ్బంది కలిగించే పోస్టులు గ్రూపులలో వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని సూచించారు. ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

అదృశ్యమైన వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

గత మార్చి 25న నమోదైన అదృశ్యంలో కేసులో వృద్ధురాలు తాటి లక్ష్మీదేవి (60) మృతి చెందినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారెడ్డిపల్లెకు చెందిన తాటి లక్ష్మీదేవికి మతి స్థిమితం సరిగా లేదు. అప్పుడప్పుడు మూర్ఛ వ్యాధితో బాధపడుతూ ఉండేదన్నారు. కూలికి పోయిన భర్తకు భోజనం ఇచ్చేందుకు వెళ్లిన లక్ష్మీదేవి కొండలో దారి తప్పిపోయింది. మూర్ఛ రావడంతో కింద పడి మృతి చెందినట్లు చెప్పారు. బుధవారం మండలంలోని బొందలకుంట సమీపంలోని కొండలో మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పారు. ఘటనా స్థలంలోనే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు సిఐ తెలిపారు. లక్ష్మీదేవి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎన్.వరదరాజులరెడ్డి

టిడిపి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

నియోజకవర్గంలోని సోమలవారి పల్లె పంచాయతీ పరిధి ఈశ్వరరెడ్డి నగర్ 8, 9, 10, వార్డుల్లో బుధవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజు రెడ్డి, ఆయన సోదరుడు నంద్యాల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన టిడిపి నాయకులను ఈశ్వర్‌రెడ్డి నగర ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో ప్రతి గడప తిరుగుతూ, టిడిపి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఐదవ వార్డు కౌన్సిలర్ మురళి, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, నాయకులు బద్వేలు శ్రీనివాసరెడ్డి, పల్లేటి రాముడు, సాంబశివుడు, పగడాల సుబ్బారెడ్డి, గంగాధర్, రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, చలమయ్య, ఖాసీం, షామీర్, షరీఫ్ కవి, వార్డులోని టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


టిడిపిలో చేరిన షరీఫ్ కుటుంబం

తేలు మందు షరీఫ్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్న ప్రముఖ ఆయుర్వేదిక నిపుణులు, తేలు మందు షరీఫ్ కుటుంబం బుధవారం మైదుకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గానికి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపు ఎంతో చారిత్రాత్మక అవసరమన్నారు. ఆయన గెలుపునకు తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రజలు ముందుకు వచ్చి పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని షరీఫ్ కోరారు. కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని టిడిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి సిద్దారం ఖదీరుల్లా తెలిపారు. పట్టణంలోని ముస్లిం కాలనీ, బీసీ కాలనీలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిడిపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో ఖదీరుల్లా

కరెంటు బిల్లు ముట్టుకుంటే షాక్

ప్రజాశక్తి - వేంపల్లె

జగన్ పాలనలో కరెంటు బిల్లులు ముట్టుకొంటే షాక్ కొడుతున్నాయని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జలగ మనిషి రక్తం పీల్చినట్లు జగన్ ప్రభుత్వం ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచారన్నారు. ధరల వాత, ఛార్జీల మోత అన్న చందంగా జగన్‌రెడ్డి పాలన తయారైందని విమర్శించారు. మద్యం, ఇసుక, సిమెంటు, పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులు ధరలు పెంచారన్నారు. ఆర్‌టిసి, విద్యుత్ ఛార్జీలు ద్వారా అయిదేళ్లల్లో జగన్ ప్రభుత్వం ప్రజలపై రూ.3 లక్షల కోట్లు అదనపు భారం మోపారని విమర్శించారు. వైసిపి ఇచ్చిన ఇళ్లు పిచ్చుక గుళ్లతో సమానమన్నారు. పులివెందుల పట్టణంలో 7079 ఇళ్లు ఇచ్చి అయిదేళ్లల్లో 310 మాత్రమే పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఒక ఇంటిలో కూడా చేరలేదని చెప్పారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, మందు బాబులను, ఉద్యోగులను, ఆగ్రిగోల్డ్ బాధితులను, సర్పంచులను, కాంట్రాక్టులను ఇలా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ధృవకుమార్‌రెడ్డి, వేమా నాగరాజా, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, ఉత్తన్న, వినయ్, బాలం సుబ్బరాయుడు, రాఘవ, అమర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

రామిరెడ్డిపల్లెలో వైసిపి నాయకుల ప్రచారం


రామిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి సీఎంగా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన బామ్మర్ది డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో వైసిపి నేత సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి దినేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేవారు. మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చేందుకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ప్రజా సమస్యలను కూడా వారు తెలుసుకొంటూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీరామినవమి సందర్భంగా రామిరెడ్డిపల్లిలోని శ్రీరామ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రచార కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, నిసార్ బాషా, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, పాస్టర్ రవి, సింగపూర్ సుబ్బారెడ్డి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, రామ నరసింహారెడ్డి, శ్రీనువాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

చక్రాయపేట : మండలంలోని మహాదేవపల్లె గ్రామ పంచాయతీలో బొజ్జవాండ్లపల్లె, మహదేవపల్లె దళితవాడ, గ్రామాల్లో వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ పార్టీలు, కులాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. మళ్లీ ఇదే పాలన కొనసాగించాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే సిఎంగా గెలిపించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్ రెడ్డి, జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, జేసిఎస్ దోమల రామాంజనేయరెడ్డి, సమన్యకర్త ఓబుల్‌రెడ్డి, మారెళ్ళ మడక సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సభాపతి నాయుడు, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, సతీష్ రెడ్డి కుమారుడు రోహన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న వైఎస్ కొండారెడ్డి, నాయకులు

అధికారులూ.. స్పందించండి


సోమాపురం దళితవాడలో అధ్వానంగా ఉన్న పారిశుధ్యం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉంది. సిమెంటు రోడ్లు ఏర్పాటు చేసినప్పటికీ డ్రయినేజీ కాలువలు లేకపోవడంతో చేతి పంపులు, కుళాయిల నుంచి వచ్చే వృథా నీరు రోడ్లపై నిల్వ ఉంటోంది. మురికి వల్ల దోమలు ఎక్కువవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సోమాపురం దళితవాడలో చేతి పంపుల వద్ద మురుగు నీరు అధికంగా పేరుకుపోతోంది. పంచాయతీ అధికారులు వాటిని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. రోడ్లపై నిలువ ఉంటున్న మురికి నీరు పాచి పట్టి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దోమకాటుతో పలు రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమాపురం దళితవాడ, రేపల్లె, ఖాదర్ పల్లె, విశ్వనాథాపురం, బద్రిపల్లె, నెర్రవాడ, గుంత చియ్యపాడు, తదితర గ్రామాల్లో పారిశుధ్యం చాలా అధ్వానంగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నడిరోడ్డుపై గుంత.. ప్రమాదాలకు నిలయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



నడిరోడ్డుపై గుంత ప్రమాదాలకు నిలయంగా మారింది. వివరాలలోకి వెళితే.. పట్టణంలోని ఎత్తపువారి కాలనీలో జయరాజు అనే వ్యక్తి ఇంటి దగ్గర రోడ్డు మధ్యలో గుంతలు తీసి చాలా రోజులైంది. ఇలా మూడు చోట్ల తీశారు. కానీ వాటిని పూడ్చకుండా అలాగే వదిలి పెట్టారు. వాటి వల్ల చాలామంది ఆ గుంతలో కింద పడి గాయాలపాలయ్యారు. ఈ దారిన వెళ్లాలంటే హడలిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూడ్చవలసిందిగా కోరుతున్నారు. ఇటీవల పురోహితుడు హనుమాన్ స్వామి సామాజిక మాధ్యమాల ద్వారా వీటి వలన ఇబ్బంది పడడం జరిగిందని తెలిపారు.

జై భారత్ నేషనల్ పార్టీని ఆదరించండి

- జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి దంపేట్ల శ్రీనివాసులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జై భారత్ నేషనల్ పార్టీని జిల్లా ప్రజలు ఆదరించి అభ్యర్థులను గెలిపించాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి దంపెట్ల శ్రీనివాసులు కోరారు. బుధవారం ఎంపీ అభ్యర్థి పెర్నపాటి ఓబన్నను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా జేడీ లక్ష్మీ నారాయణ అలియాస్ వివి లక్ష్మీనారాయణ తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో జై భారత్ నేషనల్ ఎమ్మెల్యే అభ్యర్థులను, ఎంపీ అభ్యర్థి ఓబన్నను గెలిపించాలని కోరారు. జిల్లా సమస్యలను పార్టీ అధినేతకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాసులు, కిరణ్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, నాయకులతో ఎంపీ సంప్రదింపులు

ప్రజాశక్తి - ముద్దనూరు

వైసిపిలో అసమ్మతితో ఉన్న ముఖ్య నేతలు, సర్పంచ్‌లు, నాయకులు, ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులతో బుధవారం ఎంపీ అవినాష్‌రెడ్డి సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. మండల కేంద్రంలోని ఓ ముఖ్యనేత నివాసంలో ఎంపీ సమావేశం నిర్వహించినట్లు సమాచారం. సర్పంచులు ఆయా గ్రామ పంచాయతీల సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. పార్టీకి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని ఎంపీ కోరినట్లు తెలిసింది. రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక సర్పంచ్, నాయకుల సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీ హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు.

ఉత్సాహంగా పార్వేట ఉత్సవం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణం పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో బుధవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పండితులు సీతారామ లక్ష్మణులను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ పెద్దల సమక్షంలో సీతారామ లక్ష్మణ దేవస్థానం ఆవరణలో సీతారాముల కల్యాణం ఆలయ పండితులు నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం ఊరి పరిసర పొలిమేర ప్రాంతంలో గ్రామ పెద్దలు కలిసి కుందేలు పార్వేట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని కుందేలును పట్టుకోవడానికి ప్రయత్నాలు చేశారు. సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు పానక, పప్పు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


పోటాపోటీగా సాగుతున్న పార్వేట

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



కలకడ : రాములోరి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలో శ్రీ రామనవమి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని రామాల యాలలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లిలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలకు శ్రీరామనవమి సందర్భంగా విశేష అలంకరణ చేశారు. నిమ్మనపల్లి, అగ్రహారం, బాలినాయనపల్లె, మండ్యంవారిపల్లె, వెంకోజీగారిపల్లెలో నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వెంకోజిగారిపల్లెకు చెందిన జయంతి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను, వడపప్పు, పానకం పంపిణీ చేశారు. ఆలయం వద్ద మంచిగుంటపల్లెకు చెందిన పెద్ద రెడ్డప్ప అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను సిద్ధం చేశారు. **కలకడ:**మండలంలోని గోపాలపురం, కోన, గుడిబండ, ఎర్రకోటపల్లి, అగ్రహారం, నడిమిచర్ల, పాపి రెడ్డి గారి పల్లి, బొజ్జ గుంటపల్లి, రాతిగుంటపల్లి, శ్రీనివాసపురం, ఏను గొండపాలెం దొడ్డిపల్లి, ఎర్రయ్యగారిపల్లి, బాటవారిపల్లి గువ్వలవాండ్లపల్లి, ముడియంవారిపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో శ్రీరాముని చిత్రపటాలను ప్రత్యేకంగా పూజించి, చాందిని బండ్లతో అలంకరించి బళ్లారి డప్పులు, కోలాటాలు, చెక్కభజనలు, పండరి భజనలు, మేళ తాళాలు మధ్య ఘనంగా ఊరేగినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు గావించినట్లు తెలిపారు. **గాలివీడు:** మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోరాన్ చెరువు పంచాయతీ కరిమిరెడ్డి గారిపల్లి వద్ద చాందిని బండితో శ్రీరామ దేవాలయం చుట్టూ ప్రదర్శన చేసి గేటు వద్ద బుజ్జుపల్లి వద్ద పక్కిరా రెడ్డిగారిపల్లి వద్ద చెక్కభజనలతో నృత్యాలు చేశారు. అన్ని దేవాలయాల్లో పానకం, వడపప్పును పంచిపెట్టారు. **రాయచోటి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలోని శ్రీ రామాంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాంప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో తిరుమల వేద పాఠశాల పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ప్రత్యేక అలం కరణలు చేసి కల్యాణతంతు జరిపించారు. కార్యక్రమంలో ఆలయం కమిటి సభ్యులు కావలి వెంకటసుబ్బారెడ్డి, రాజారెడ్డి, అంగడి సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, సాయి రాం, సుబ్బరామయ్య, వెంకట్రామరాజు, గుడిరాజా, పీరయ్య, హోటల్ మల్లికార్జున, మెడికల్ స్టోర్ హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. **పీలేరు:** పట్టాభిరాముడి జన్మదినాన్ని పురస్క రించుకుని స్థానిక ప్రకాశం రోడ్డు లోని శ్రీకోదండరామస్వామి ఆలయం వద్ద, సదుం రోడ్డులోని శ్రీ కల్యాణ సీతా రామస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆనంద్‌స్వామి, నంద్యాల మణి, మణి స్వామి, శంకర, కోడి రామకృష్ణారెడ్డి తదితర భక్తులు కళ్యాణోత్సవంలో సతి సమేతంగా పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పట్టణంలోని స్థానిక మెయిన్ రోడ్డు లోగల ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న రామాయణ సప్తాహం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన బుధవారం శ్రీరామనవమి ప్రాధాన్యాన్ని గురించి గంగనపల్లి వెంకటరమణ వివరొంచారు. పే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భగవంతుడు వివిధ సమయాలలో వివిధ రూపాలలో అవతరిస్తూ ధర్మసంస్థాపన చేస్తుంటాడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ వేద పండితులు యతి రాజం హరినాధ శర్మ, రవికుమార్ శర్మ, శ్రీ భగవద్గీత సేవా సత్సంగం అధ్యక్షులు బొమ్మ వరం మునీశ్వర్ రెడ్డి, కార్యాధ్యక్షులు తుంగా వెంకటరమణారెడ్డి, కోశాధికారి నాగా వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, చీనేపల్లి చంగయ్య పాల్గొన్నారు. **పెద్దమండ్యం:** మండలంలోని అన్నీపంచాయతీల్లో శ్రీరామనవమి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రామాలయాలు ను విద్యుత్ కాంతులతో అలంకరించి ,సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి పేద మంత్రాలతో పూజ నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు మణికంఠ శర్మ, ప్రసాద్ స్వామి, పవన్ కుమార్ స్వామి ,నరసింహ స్వామి ఆస్తుతస్వామి, విజయకుమార్ స్వామి పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** మండలంలోని రామాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన బి.కొత్తకోట పట్టణంలోని పోకనాటి వీధిలోని శ్రీరాముని ఆలయంలో సీతారామాంజనేయ ఉత్సవ విగ్రహాలకు శ్రీరామనవమి సందర్భంగా విశేష అలంకరణ చేసి సీతారాముల కల్యాణంఅత్యంత వైభవంగా జరిపించారు. పోకనాటివీధి యువజన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **చెన్నూరు :** సీతారాముల కల్యాణ మహోత్సవం శ్రీమాన్ సిహెచ్ వరదరాజన్ ప్రధాన ఆలయ అర్చకులు శ్రీ జయకృష్ణ శర్మ వేద పండితుల బృందం వందలాదిమంది మహిళలు భక్తులు తిలకిస్తుండగా కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటుచేసి మజ్జిగ, తాగునీరు ఏర్పాటు చేశారు. చెన్నూరులో ఆంజనేయ స్వామి జండాల ఊరేగింపు శ్రీరామనవమి పురస్కరించుకొని చెన్నూరులో పలు ప్రాంతాల్లోని రామాలయం నుంచి ఆంజనేయస్వామి జెండాలను ఊరేగింపు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చెన్నూరు సిఐ పార్థసారధి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. **కడప సిటీ :** శ్రీరామనవమి వేడుకలను విజయ దుర్గ కాలనీ కమిటీ సభ్యులు, సంగీనాథం ఆంజనేయులు, గోవిందు నాగరాజు, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిం చుకున్నారు. శ్రీ రాముల వారి జన్మదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిం చారు. ఈ ఉత్సవాలలో శ్రీరాముని చిత్రపటాలను ప్రత్యేకంగా పూజించి, చాందిని బండ్లతో అలంకరించారు. భక్తులకు అన్నదాన ప్రసాదాలు గావించినట్లు తెలిపారు. విజయ దుర్గ కాలనీవాసులు వేణుగోపాలస్వామి, రాజా రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీను పాల్గొ న్నారు. **తంబళ్లపల్లి :** మండల కేంద్రంలో ని రామాలయంలో టిఎన్ కుటుంబీకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పలుచోట్ల సీతారాముల చిత్రపటాన్ని ఊరేగింపులు నిర్వహించారు. **పులివెందుల రూరల్ :** మండల పరిధిలోని శ్రీరాముని ఆలయాల్లో సీతారాముల కల్యాణం వేద పండితుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. నగరగుట్ట ఆలయంలో సీతారాములను కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. రీడింగ్ రూమ్ సమీపంలో ఉన్న శ్రీరామ ఆలయంలో పులివెందుల వైసిపి మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, ఏపీ పౌరసర శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి సీతారాములను దర్శించుకున్నారు. పలుచోట్ల పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. **సింహాద్రిపురం :**మండలంలోని నిడివెలగల గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆలయ అర్చకుడు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. సింహాద్రిపురంలోని కోదండ రామాలయం, గురజాలలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. **చాపాడు** : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో సీతారాముల కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్దారెడ్డిపల్లె, నాగాయపల్లె, విశ్వనాథాపురం, చాపాడు, చియ్యపాడు, గుంతచియ్యపాడు, లక్ష్మీపేట, శ్రీరాములపేట తదితర గ్రామాల్లో కల్యాణం నిర్వహించారు. నాగాయపల్లె గ్రామంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేపట్టారు. తీర్థ ప్రసాదాలుగా పానకం, వడపప్పు పంపిణీ చేశారు. అన్ని గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కోలాటం, భజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. **కొండాపురం :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆలయ అర్చకుడు పురుషోత్తం శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పానక మందారంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఒంటెద్దు శివలింగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఏర్పాటు చేశారు. డిఎస్‌పి స్థాయి అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులతో పోలీసులు చర్చించి సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఒంటెద్దు రామలింగారెడ్డి, ఆలమూరు జగన్మోహన్‌రెడ్డి బ్రదర్స్, లింగిరెడ్డి హరినాథ్‌రెడ్డి బ్రదర్స్, జడ్పిటిసి శేఖర్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** ప్రొద్దుటూరు కోనేటి కాలువ వీధిలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలోని సీతారాముల వారికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి బుధవారం ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామనవమి సందర్భంగా విజయనగరం వీధిలోని వైసిపి నాయకులు మోడెం సందీప్ ఇంటి నుండి తలంబ్రాలను తీసుకొచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **మైదుకూరు :** మైదుకూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సీతారాముల కల్యాణం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, టిటిడి పాలకమండలి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఆర్యవైశ్య అధ్యక్షుడు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో దొంతు వెంకటసుబ్బయ్య, డివి సునీల్ కుమార్, మిట్టా సురేష్‌బాబు, ఎలిశెట్టి గురుప్రసాద్, కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యురాలు, పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. **చక్రాయపేట :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి, ఆలయ చైర్మన్ కృష్ణతేజ ఆధ్వర్యంలో..చక్రాయపేటలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ మోపురి రామాంజ నేయరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్య క్రమం తోపాటు సీతారామ లక్ష్మణుల గ్రామోత్సవం నిర్వహించారు. ఆంజనేయపురం రామాంజనేయ ప్రసాద్, రాధాకృష్ణయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కల్యాణం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. **కడప అర్బన్:** శ్రీరామనవమిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి కడప అసెంబ్లీ టిడిపి మాధవి బుధవారం నగరంలోని పలు రామా లయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి తీర్థప్ర సాదాలు అందుకున్నారు. ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చి రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వారు స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. అనంతరం దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. **రామసముద్రం :** మండలంలోని ఎర్రబో యనపల్లి, జంగాలపల్లి ,ఆల్చేపల్లి గ్రామాల్లోని శ్రీరామనవమి సంద ర్భంగా సీతారాముల వారికి కల్యాణోత్సవం జరిపి భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాల్లో పానకాలు పన్యారాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భజనలు చేసి అందరినీ ఆక ట్టుకు న్నారు. ఆలయంలోని అర్చకులు స్వామివారికి మంగళ స్నా నాలు చేయించి కల్యాణోత్సవం జరిపించారు. కల్యా ణోత్స వం తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కొండాపురం :అన్నదానం నిర్వహిస్తున్న తిమ్మాపురం వాసులు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



పీలేరు: రాములోరి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు




కడప: రామాలయంలో పూజలు చేస్తున్న శ్రీనివాసరెడ్డి, మాధవి



బి.కొత్తకోట : రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కమనీయం... శ్రీసీతారాముల కల్యాణం


సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

జిల్లాలో ప్రసిద్ధి చెందిన వాల్మీకిక్షేత్రం శ్రీ పట్టాభిరామస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు బుధవారం రాత్రి 8గంటల నుంచి 10 గంటల వరకు ఆశ్లేష నక్షత్రంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సాధారణంగా అన్ని రామక్షేత్రాలలో శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణం నిర్వహిస్తుంటారు. అయితే దేశంలో ఇందుకు భిన్నంగా వాల్మీకిపురంలో సీతమ్మవారు జన్మదినమైన ఆశ్లేష నక్షత్రంలో సీతారాముల కల్యాణం నిర్వహించడం ఇక్కడి విశేషం. వేకువజామున సుప్రభాతసేవతో స్వామి వారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, పంచాంగ శ్రవణం, అర్చన, కొలువు, బలి, శాత్తుమొర, ఉదయం తిరుచ్చిలో స్వామివార్లకు అలంకరణ, అనంతరం తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అలాగే 10గంటల నుంచి స్నపన తిరుమంజనంకు విచ్చేసిన భక్తులు స్నపన తిరుమంజనం తిలకించి తన్మయత్వం చెందారు. సాయంత్రం ఊంజల మండపంలో స్వామివారికి ఊంజల్ సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. నూతన వధూవరులైన సీతారాములకు పట్టుపీతాంబరాలు, విశేషాభరణాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు పట్టణ పరిధి తోటవీధిలోని టిటిడి స్థలంలో ఆరుబయట ఏర్పాటు చేసిన అతిసుందరంగా అలంకరించిన మైధిలి కల్యాణ వేదికపై వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఆర్జిత కల్యాణోత్సవ దంపతులు ఆశీనులై తిలకిస్తుండగా సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. సీతారాములు ముత్యపు తలంబ్రాలతో తడిసి ముద్దయ్యారు. సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రులవారిని అలంకరించి ఆస్థానం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కల్యాణోత్సవానికి వేలాది మంది భక్తులు రావడంతో తోటవీధి కిక్కిరిసింది. ఆర్జిత కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు నూతన వస్త్రం, ప్రసాదాలను అందజేశారు. రాత్రి 11గంటలకు తనప్రియమైన గరుడ వాహనంపై సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి తిరుమాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ 50 సంవత్సరములకు ఒకసారి మాత్రమే శ్రీరామనవమి రోజున సీతమ్మ నక్షత్రము ఆశ్లేష నక్షత్రము రావడం విశేషమన్నారు. భక్తులకు తోటవీధి స్థానికుడు దశరథ రామవంశి బెల్లంపానం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు, భక్తులు


మొగిలప్ప మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి స్పెషల్ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం బుధవారం కలకలం రేపింది. చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం, ముత్తుకూరుకి చెందిన మొగిలప్ప (67) నాటు సారా కేసులో అరెస్టయ్యాడు. నిందితున్ని మంగళవారం రాత్రి తీసుకొచ్చి పోలీసులు మదనపల్లి స్పెషల్ సబ్ జైల్లో రిమాండ్ చేశారు. సబ్ జైల్ బ్యారక్‌లో ఉంటున్న మొగిలప్ప బుధవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉండడాన్ని గుర్తించి వెంటనే జైలర్లు మొగిలప్పను మదనపల్లి జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగానికి తరలించారు. పరీక్షించిన అత్యవసర విభాగం డాక్టర్లు అతను అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. అనంతరం సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన విషయం తెలుసుకున్న మదనపల్లి ఆర్‌డిఒ హరిప్రసాద్ జిల్లా ఆస్పత్రి మార్చురీలో ఉన్న మృతదేహాన్ని తహశీల్దార్ రమాదేవి, సిఐ వల్లిబాష, ఎస్ఐ వెంకట సుబ్బయ్య, సబ్ జైలర్ రామకృష్ణ యాదవ్ సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మృతికి గల కారణాలపై మృతుని కుటుంబీకులను, మాల మహానాడు నాయకులను విచారించారు. మృతికి గల కారణాలపై పూర్తిస్థాయి విచారణచేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు ఆర్‌డిఒ తెలిపారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయపరిశీలకులు

ప్రజాశక్తి - కడప

సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం వ్యయపరిశీలకులు బుధవారం సాయంత్రం జిల్లాకు చేరుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప పార్లమెంటరీ నియోజకవర్గానికి కె.ఎస్.రమేష్ భారతి(ఐఆర్ఎస్), బద్వేల్, కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలకు సత్యేంద్ర సింగ్ మెహరా (ఐఆర్ఎస్), జమ్మలమడుగు, ప్రొద్దుటూరు మైదుకూరు నియోజకవర్గాలకు రాజేష్ కుమార్ మీనా (ఐఆర్ఎస్) జిల్లాకు చేరుకున్నారన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి-మదనపల్లి

ఈ నెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు మదనపల్లి అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి సి.హరిప్రసాద్ తెలిపారు. బుధవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థితోపాటు నలుగురు ప్రతిపాదిత వ్యక్తులను అనుమతిస్తామన్నారు. కార్యాలయంలో నామినేషన్లు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు స్వీకరిం చడం జరుగుతుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు అన్నీ ఏర్పాట్లు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. మూడు గంటలలోపు వచ్చే అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే స్వీకరిస్తామన్నారు. పోటీ చేసే అభ్యర్థులు సమయపాలనతోపాటు తమకు సహకరించాలని కోరారు. ఇందుకు సబ్ కలెక్టర్ కార్యాలయం ఇరువైపులా 100 మీటర్లు, 200 మీటర్లు నిషిద్ధ ప్రదేశాలుగా మార్కు చేయడం జరిగిందని ఇది అభ్యర్థులు గుర్తించి సహకరించాలన్నారు. అదేవిధంగా నామినేషన్ల చివరి రోజైన 25వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటల నుండి 3 గంటల వరకు తమ సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా ప్రకటిస్తామన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఫారం 26తో పాటు ఆపిడ విట్స్, నామినేషన్ల పత్రాలు, నేర సంబంధిత కేసుల వివరాలు అభ్యర్థులు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ల ప్రక్రియను వీడియో ద్వారా రికార్డ్ చేయబడుతుందని తెలిపారు. కావున పోటీ చేయు అభ్యర్థుల అందరూ ప్రభుత్వ ఆదేశాలను పాటించి నామినేషన్లను వేయాలని కోరారు. సమావేశంలో తహసిల్దారులు బాలాజీ రాజు, రమాదేవి, శ్రీనివాసులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వారసత్వ ప్రాంతాలతో పర్యాటక అభివృద్ధి : 'మూల'



పర్యాటక ప్రాంతాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని వారసత్వ ప్రాంతాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తే పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందగలదని వైవీయూ పాలక మండలి సభ్యుడు, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మునిరావువీధిలోని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యాలయంలో జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒక్కసారి పెట్టుబడితో జిల్లాకు ఆర్థికంగా సహాయపడగలిగే పర్యాటకరంగం పట్ల ప్రత్యేక దష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వైవీయూ ఫైనార్ట్స్ విభాగం ప్రతినిధి డాక్టర్ కోట మత్యుంజయరావు మాట్లాడుతూ జిల్లాలో అపురూపమైన వారసత్వ సంపద ఉందని, వాటిని పర్యాటకంగా తీర్చిదిద్దగలిగితే ఆర్థికంగా జిల్లాకు సహాయకారిగా ఉండగలదన్నారు. జిల్లా నలుమూలల పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, సర్క్యూట్‌లుగా విభజించి కనీసం వారానికి ఒకమారు నామమాత్రపు ఛార్జిలతో బస్సు ద్వారా పర్యటనలు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడి మాట్లాడుతూ వారసత్వ సంపదను పర్యాటక సంపద దష్టితో పరిశీలించాలని, ఈ రంగం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు మాట్లాడుతూ జిల్లాలోని వారసత్వ ప్రాంతాలకు ప్రత్యేక యాత్రలు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా ప్రజలకు ఆ ప్రాంతాల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని యాత్రలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సి.పి. బ్రౌన్ లైబ్రరీ జి.హరిభూషణ్‌రావు, యోవేవి లలిత కళల విభాగం సిహెచ్. వెంకటేశ్, గొబ్బూరి కోటేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ కడప ఎమ్మెల్యే టికెట్ సుమంత్ కుమార్‌కు ఇవ్వాలి'

ప్రజాశక్తి - కడప

కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం తన కుమారుడు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్‌కు కేటాయించాలని పిసిసి ఉపాధ్యక్షులు బండి జకరయ్య అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత క్రిస్టియన్ సామాజిక వర్గంకు చెందిన తాను 40 ఏళ్ల నుండి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుండి సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా, కాంగ్రెస్ కడప నగర అధ్యక్షునిగా, ఎఐసిసి సభ్యునిగా, పిసిసి ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం పిసిసి ఉపాధ్యక్షుని హోదాలో ఉన్నానని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కడప నియోజకవర్గం నుండి సుమంత్ కుమార్‌ను బరిలో దింపాలని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయాలని పార్టీ ఆదేశాలను సారం హైకమాండ్‌కు విజ్ఞప్తి చేసి దరఖాస్తు చేశామన్నారు. అంతర్గతంగా పార్టీలో ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. కడప నగరంలోనే పారిశ్రామికవేత్తగా వందల మందికి ఉపాధి కల్పిస్తూ సామాజిక సేవలో ముందున్నానని తెలిపారు. ఈ ఎన్నికలు మాకు కొత్త కాదన్నారు. గతంలోనే నా భార్య బండి మార్తమ్మ ఎంపిటిసిగా గెలుపొంది కడప మండల వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ నిర్వహించిన ఎన్నికల్లో నా కుమారుడు బండి సుమంత్ కుమార్ కడప జిల్లా అధ్యక్షునిగా పోటీ చేసి రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లు సంపాదించి జిల్లా అధ్యక్షునిగా గెలుపొందారు. కడప నియోజకవర్గంలో ఆర్థిక, బంధు, స్నేహ, రాజకీయ బలం పక్క పార్టీలతో తీసిపోకుండా పోటీ ఉండగల సత్తా ఉందన్నారు. అధిష్టానం ఆలోచించి వీలైనంత త్వరగా కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా బండి సుమంత్ కుమార్ పేరును ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.


మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధుసూదన్

నిఘా చర్యలను పటిష్టం చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కడప

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో నిఘా పర్యవేక్షణ చర్యలను మరింత పటిష్టం చేయాలని కడప ఆర్‌డిఒ, కడప నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.ఆర్.మధుసూదన్ నిఘా పర్యవేక్షణ అధికారులకు సూచించారు. బుధవారం కడప ఆర్డీవో కార్యాలయ సభా భవనంలో సాధారణ ఎన్నికలు-2024 లకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ టీమ్స్ మొదలైన నిఘా పర్యవేక్షణ అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేయాలన్నారు. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ నిరం తరం 24/7 కొనసాగించాలన్నారు. సర్వైలన్స్ టీములను మూడు షిఫ్టులుగా ఏర్పాటు చేసి నిర్దేశించిన చెక్ పోస్టుల వద్ద నిఘా ఉంచాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపత్యంలో.. బుధవారం రాత్రి 10 గంటల నుండే నిఘా పర్యవేక్షణా టీములు మరింత పటిష్టంగా చర్యలు చేపట్టాలన్నారు. భారీ స్థాయిలో నగదు, బంగారం, మద్యం, ఓటర్లను మభ్యపెట్టే ఇతర వస్తువులు అక్రమంగా రవాణా జరిగే అవకాశాలకు అడ్డుకట్టలు వేయాలన్నారు. ఎక్కడా కూడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు గురికాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అందులో ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ పారదర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-చెన్నూరు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం చెన్నూరు కొత్త రోడ్డు శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన లోమడ వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు వైసిపిలో చేరాయి. స్థానిక మైనార్టీ కాలనీలో పారుక్ బాబా, అన్వర్ బాష, అబ్దుల్ రబ్, మునీర్ అహ్మద్, వారీస్, సాదిక్ అలీ, హస్రత్, జుమన్, నూర్, ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వీరందరికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కిట్టు, చంద్ర, గురయ్య, సాయి, లక్ష్మణ్ రెడ్డి, మౌలాలి అల్లా బకాష్ ఖాదీర్ గులాం, ముబారక్, అలీ, కవిత, ఖాదర్ బాషా, భాను, రఫీ, మోహిదీన్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జిఎన్.భాస్కర్‌రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ బాబు, ఆర్‌విఎస్‌ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.